PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 18-05-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 256 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యులపై భారం: సీఎం రేవంత్‌రెడ్డి
- డీజిల్ ధరల పెంపుతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ప్రమాదం
- మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై రేవంత్ తీవ్ర విమర్శలు
- ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి ధరల పెంపు: రేవంత్
- ఎన్నికల ముందు మాట తప్పి ప్రజలను మోసం చేశారని ఆరోపణ
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విశ్వాస ఘాతుకమని మండిపాటు
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రానికి డిమాండ్
- ధరల పెంపుతో అన్ని రంగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న ఆందోళన



వివరాలు 2 లో..



## వాటిని వక్రీకరించారు - 'పరాన్నజీవి' వ్యాఖ్యలపై CJI క్లారిటీ

ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నకిలీ, బోగస్ డిగ్రీలతో ఈ వృత్తిలోకి వచ్చేవారిని ఉద్దేశిస్తూనే తాను ఆ వ్యాఖ్యలు చేశానని అన్నారు. మీడియాలోని ఓ వర్గం వాటిని వక్రీకరించిందన్నారు. భారతీయ యువత పట్ల ఎంతో గర్వపడుతున్నానని పేర్కొంటూ సీజేఐ ఓ ప్రకటన విడుదల చేశారు.

"నిన్న ఓ కేసు విచారణ సందర్భంగా మౌఖికంగా చేసిన వ్యాఖ్యలను మీడియాలోని ఓ వర్గం వక్రీకరించిన తీరును చదివి ఎంతో బాధపడ్డా. నకిలీ, బోగస్ డిగ్రీలతో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వారిని ఉద్దేశిస్తూ ఆ విమర్శలు చేశాను. ఇలాంటి వ్యక్తులే.. మీడియా, సోషల్ మీడియాతోపాటు ఇతర రంగాల్లో చొరబడ్డారు. అందుకే వారిని పరాన్నజీవులుగా చెప్పాను. మన దేశ యువతను విమర్శించానని చెప్పడం పూర్తిగా నిరాధారమైనది. దేశ యువతను చూసి ఎంతో గర్వపడుతున్నా. నాపట్ల వారికి గౌరవ మర్యాదలు ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నేనూ వారిని అభివృద్ధి చెందిన భారత్‌కు మూలస్తంభాలుగానే చూస్తాను" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

**ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి**

**స్వాచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర**




మిగతాది 2లో

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల



మిగతాది 2లో

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి




సర్పవరం జంక్షన్: కాకినాడ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి పనులకు వెళ్తున్న కూలీలు కొవ్వూరు బ్రిడ్జి వద్ద రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పేజి 2లో ▶

## బుల్లెట్ బండిపై చంద్రబాబు..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో పర్యటించారు. 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజావేదిక సమీపంలోని స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 'స్వర ఆర్ట్ గ్యాలరీ'లో గిరిజనులు ప్రత్యేకంగా రూపొందించిన ఓవర్‌కోట్‌ను ఆయన కొనుగోలు చేసి ధరించారు. అనంతరం శ్రీకాకుళం జిల్లాలో పోలీసులు ఏర్పాటు చేసిన 'హెల్మెట్ బ్యాంక్'ను సందర్శించారు. పోలీసులను అభినందించిన సీఎం హెల్మెట్ ధరించి బుల్లెట్ వాహనం ఎక్కారు. ఆయన వెంట కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ఉన్నారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక



మిగతాది 2లో

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత



మిగతాది 2లో



## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

హైదరాబాద్: చట్టంపై గౌరవంతో తన కుమారుడు భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న భగీరథ్‌ను లాయర్ల ద్వారా పోలీసులకు అప్పగించామని తెలిపారు. మరోవైపు, అతడు దేశం దాటి వెళ్లిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు.. ఐదు బృందాలతో గాలిస్తున్న నేపథ్యంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. "చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే.. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే. తాను ఏ తప్పు చేయలేదని మా అబ్బాయి పదే పదే చెబుతున్నాడు. పేజి 2లో ▶



## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

**నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి**

**మంత్రి సీతక్క సూచన**

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ. 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు.

పేజి 2లో ▶

# సంపాదకీయం

## పొదుపు సరే, విదేశీ మదుపులు ఏవీ?

‘దేశ ఆర్థిక వ్యవస్థకు నానా సమస్యలు సంచితమవుతున్నాయి. దిగుమతి సుంకాలపై అమెరికాతో మన సంబంధాలు సజావుగా లేవు. అవి కలహశీలంగా పరిణమిస్తున్నాయి. సకల కార్యకలాపాలకు విస్తరిస్తూ, విజృంభిస్తున్న కృత్రిమ మేధ సాంకేతికతను స్వంతంగా సమకూర్చుకోవడంలో మనం వెనుకబడి ఉండడమే కాకుండా తప్పుదోవలో కూడా ఉన్నాము. ఎన్నికలలో జయపతాక నెగురవేసే విషయమై ఎంతగా శ్రద్ధాసక్తులు చూపుతున్నారో అంతకంటే మిన్నగా విదేశీ పెట్టుబడిని మళ్లీ దేశానికి తీసుకువచ్చేందుకు దృష్టి పెట్టాలి, అందుకు దీక్షాదక్షతలు చూపాలి. ప్రైవేట్ పెట్టుబడి స్తబ్దమైపోయింది. కారణమేమిటి? వ్యాపారరంగ క్షేత్రస్థాయి వాతావరణం అంతులేని కష్టనష్టాలకు మాత్రమే ఆస్కారమిచ్చేదిగా ఉన్నది. అడుగడుగునా కఠిన నిబంధనలు, దర్యాప్తు సంస్థలు వ్యాపారవేత్తలను అమితంగా భయపెడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యాపార సౌలభ్యం ఎలా సాధ్యమవుతుంది? భారత ఆర్థిక వ్యవస్థ శక్తిసామర్థ్యాల పట్ల ఆశావాదులూ ఉన్నారు, నిరాశావాదులూ ఉన్నారు. అయితే ఈ ఇరువురినీ భారత్ ఒకేలా అసంతృప్తికి లోనుచేస్తోంది మనకు ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్టాక్ మార్కెట్ ఉన్నది. దానిని కాపాడుకునేందుకైనా మనం జాగరూకత చూపకపోతే ఎలా?’

పాఠక మహాశయా, ఇవి నా మాటలు అనుకుంటున్నారా? నావి కావు. పోకిరీ వ్యాఖ్యలు చేసే ముందు కొంచెం నెమ్మదించండి. ఇవి రుచిర్ శర్మ (ఙప్త్రవ =అంవ ఖఅస ఖ్షిశ్రీశ్రీ శీట చీఫ్అశీఅం, ఔష్ట్రఫ్ షవత్ షతీశీఅస్త్ర షఅప్త్ర ఝఝూఙ్ఖశ్రీఅంఎ మొదలైన సుప్రసిద్ధ పుస్తకాల రచయిత) వ్యాఖ్యలవి. దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుతెన్నులకు తీవ్ర అభిశంసనే ఆ వ్యాఖ్యలు. ఆ వ్యాఖ్యలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నానని ఒప్పుకుంటున్నాను. అమెరికాతో సన్నగిల్లిన సంబంధాలు, విదేశీ పెట్టుబడులను మళ్లీ ఆకర్షించవలసిన ఆవశ్యకత, వ్యాపార సౌలభ్యానికి సానుకూలంగా లేని పరిస్థితులు, దర్యాప్తు సంస్థల పాత్ర గురించి రుచిర్ శర్మ వ్యాఖ్యలతో విభేదించవలసిన అవసరమేమున్నది? ఆ విషయాలేవీ ప్రజల దృష్టికి రావడం లేదు. పార్లమెంటరీ, ప్రజా చర్చలలో వాటిని తెలివిగా ఉపేక్షిస్తున్నప్పుడు ప్రజలకు వాస్తవాలు ఎలా తెలుస్తాయి?నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాలలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనంద డోలికలలో ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని ఆయన గుర్తించారు. ఆ కఠోర సత్యాన్ని ఆయన అసాధారణంగా ఒప్పుకున్నారు. ప్రభుత్వం చేసిన తప్పులు, చేయని ప్రజాహిత పనులకు సంభవించిన, ఇంకా సంభవిస్తోన్న ఎనలేని కష్టనష్టాలకు ఉపశమనంగా ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి అభిలషిస్తున్నారు. ఆ మేరకు పిలుపునిచ్చారు కూడా. వాస్తవాలు ఎంత కఠినంగా ఉన్నాయో చూడండి: ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయెల్ సంయుక్త యుద్ధం ప్రారంభమై ఈ నెల 31 నాటికి మూడు నెలలు పూర్తవుతాయి. యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు; పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి; బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.95.70గా ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు; అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతం; గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతం; ఏప్రిల్--డిసెంబర్ 2025లో నికర విదేశీ పెట్టుబడి ఇలా ఉన్నది: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు-- 300 కోట్ల డాలర్లు (ఇది చాలా స్వల్పం) కాగా, విదేశీ సంస్థాగత పెట్టుబడులు 4.3 బిలియన్ డాలర్ల కంటే తక్కువ; 2025--26 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ మూలధన పెట్టుబడుల ప్రతిపాదనల మొత్తం విలువ రూ.6.6 నుంచి 6.8 లక్షల కోట్లు; 2025--26లో బంగారం దిగుమతుల విలువ 7200 కోట్ల డాలర్లు; ఏడాదికి 50 రోజుల పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసిన తరువాత పేద ప్రజలకు లబ్ధి చేకూర్చే వేతన ఉపాధి కార్యక్రమం ఏదీ అమల్లో లేదు.ఈ సమస్యలన్నిటినీ అధిగమించడమెలా? ప్రస్తుత ఆపత్కాలాన్ని అధిగమించేందుకు చేయవలసిన వాటి విషయమై ఆయన నేరుగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అవేమిటో చూద్దాం. బంగారం దిగుమతులను నిలిపివేయాలి లేదా గణనీయంగా తగ్గించాలి? అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో ఆత్మసంయమనం వహించాలి. అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. ఇంకా ఇలాంటివే మరికొన్ని. మంచిదే. ప్రజలు పాటిస్తారు. కొన్ని విషయాలలో ప్రభుత్వ సూచనలు రాకముందే వారు వాటిని పాటిస్తున్నారని కూడా చెప్పవచ్చు. మరీ ముఖ్యమైన విషయమేమిటంటే ప్రధానమంత్రి తక్షణమే చేయవలసింది ఒకటి ఉన్నది: తన ప్రభుత్వ పనితీరును నిశితంగా విశ్లేషించుకోవడం. ఆత్మపరిశీలనతోనే అన్ని మంచి పనులు ప్రారంభమవుతాయి మరి.అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారకుడుగా మొదట ప్రధానమంత్రినే చెప్పాలి. ఆయన ఇంచుమించు ప్రతి రోజూ ఢిల్లీ నుంచి సుదూర ప్రాంతాలలో ప్రారంభోత్సవాలకు లేదా కొత్త ప్రభుత్వ పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలకు విమానంలో వెళ్లుతుంటారు (తిరిగి ఢిల్లీకి వస్తారు). ఆయన కాన్వాయ్ చాలా పొడవుగా ఉంటుంది. ఇప్పుడు దానిని కుదించారనుకోండి. ఇక ఆయన ఆర్థికమంత్రి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత దుర్గతి గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు (యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ఒకటి భారత్‌ను నాలుగు బలహీన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా పేర్కొన్నదని ఆమె మహదానందంతో చెప్పుతుంటారు). 2013--14లో ప్రపంచవ్యాప్త ఆర్థిక సంక్షోభానికి ట్యాపర్ టాంట్రమ్ (ఒక కేంద్ర బ్యాంకు--సాధారణంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్-- తన ఆర్థిక ఉద్దీపనను తగ్గిస్తుందని లేదా పెంచుతుందని సంకేతం ఇచ్చినప్పుడు

## భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి ఫిర్యాదు రాగానే పీఎస్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసుల ముందు ఉంచాడు. ఆధారాలను చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. ఇవాళే బెయిల్ వస్తుందని లాయర్లు చెబుతున్నారు. ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో మా అబ్బాయిని లాయర్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. న్యాయ వ్యవస్థపై నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది. వాస్తవానికి కోర్టు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశం ఉంది. న్యాయ వ్యవస్థపై నమ్మకంతో ఇంకా ఆలస్యం కావొద్దనే ఉద్దేశంతో విచారణకు పంపించాను” అని సంజయ్ పేర్కొన్నారు.

భగీరథ్‌ని అరెస్టు చేశాం..: సీపీ రమేశ్ రెడ్డి

మరోవైపు, పోక్సో కేసులో బండి భగీరథ్‌ను అరెస్టు చేసినట్లు సైబరాబాద్ సీపీ రమేశ్‌రెడ్డి వెల్లడించారు. ‘నార్సింగిలో పోలీసు అకాడమీ వద్ద పట్టుకున్నాం. పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించాం’ అని తెలిపారు.

ఇదిలా ఉండగా.. భగీరథ్‌ని అరెస్టు చేశారంటూ వస్తున్న వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. “భగీరథ్ అరెస్టు కాలేదు.. పోలీస్ విచారణ కోసం హాజరయ్యాడు. ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు” అని పేర్కొంటూ ఓ ఫొటోను షేర్ చేయడం గమనార్హం.

ఈ నెల 8న భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు కాగా.. సీఎం ఆదేశాలతో ఈ కేసుపై డీజీపీ సీవీ ఆనంద్ సిట్ ఏర్పాటు చేశారు. ఈ కేసును కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ దర్యాప్తు చేస్తున్నారు. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోక్సో సెక్షన్లు మార్చారు. భగీరథ్‌పై ఈ ఉదయం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

మొదటిపేజీ తరువాయి

32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిందీ. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## SRH vs RCB మ్యాచ్.. సజ్జనార్ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మే 22న ఉప్పల్ వేదికగా జరగనున్న ఎస్‌ఆర్‌హెచ్, ఆర్సీబీ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్‌ను సైబర్ కేటుగాళ్లు తమకు అనుకూలంగా మలచుకుంటున్నట్లు సీపీ సజ్జనార్ హెచ్చరించారు. “సోషల్ మీడియా వేదికగా ఐపీఎల్ టికెట్ల బుకింగ్‌కు సంబంధించి అనేక ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన ‘డిస్ట్రిక్ట్’ యాప్‌ను పోలిన రంగులు, లోగోలతో ఉన్న నకిలీ యాప్‌లను సృష్టించి, తక్కువ ధరకే టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఫేక్ యాప్స్‌తో తస్మాత్ జాగ్రత్త. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియాలో వచ్చే అనధికార లింకులను నమ్మి మోసపోవద్దు. ఇలాంటి ఫేక్ యాప్స్, వెబ్‌సైట్లపై నిఘా ఉంచాం. ఎవరికైనా ఇలాంటి యాప్స్, వెబ్‌సైట్ల గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి” అని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

## భానుడి భగభగ.. ఆదిలాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ అధికారి ధర్మరాజు తెలిపారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం.. నలుగురి మృతి

మొదటిపేజీ తరువాయి

క్షతగాత్రులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మృతులను చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి (60), పాలిక కృష్ణవేణి (35), చిట్టెమ్మ (45), చెల్లూరి అన్నవరం (45)గా గుర్తించారు. మట్టపర్తి అరుణ కుమారి, పాలిక నాగమణి తీవ్రంగా గాయపడ్డారు.




**పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి**

కాకినాడ జిల్లా రోడ్డు ప్రమాదంపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మహిళా ఉపాధి కూలీలు బాధాకరమన్నారు. పని ప్రదేశంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం వెంటనే అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పని ప్రదేశంలో వేగ నియంత్రణకు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు.. విశ్వాస ఘాతుకం: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పోస్టు చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని విమర్శించారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు.

ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధాన్ని సాకుగా చూపించి.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని చెప్పుకొంటున్న మోదీ ప్రభుత్వం.. ధరల పెంపును ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ధరలు పెంచబోమని ఎన్నికలకు ముందు పదేపదే చెప్పి.. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవక ముందే.. బాదుడు మొదలు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇది విశ్వాస ఘాతుకమేనన్నారు. పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ వాడకంతో అనర్థాలు

మొదటిపేజీ తరువాయి


ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం మచిలీపట్నం రైతు బజార్ ప్రాంగణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించాలన్నారు. గ్రామ వార్డు, సచివాలయాల వారీగా ప్రతినెల మూడో శనివారం ఈ కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను, ప్రజలకు జరిగే నష్టాలను వివరించాలని.. దీనిపై సమగ్ర అవగాహనతో ముందుకు వెళ్లాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల ప్రైవేటీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరి అని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సబ్సిడీ ఇస్తున్నప్పటికీ.. ఒక్కో బస్సు ధర సుమారు రూ.1.60 కోట్ల నుంచి రూ. 1.70 కోట్ల వరకు ఉందన్నారు. ?ఇంత పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించి బస్సులను కొనుగోలు చేయడం ప్రస్తుతానికి ఆర్టీసీకి, ప్రభుత్వానికి సాధ్యం కాని పనిగా చెప్పుకొచ్చారు. దీనికి బదులుగా బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగిస్తే.. వారే పెట్టుబడులు పెట్టి బస్సులను నడుపుతారన్నారు. దీనివల్ల ఆర్టీసీపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ÷ూష్ట్రంలో సుమారు 10 వేల బస్సులు నడుస్తున్నాయని ఆర్టీసీ ఛైర్మన్ తెలిపారు. వాటన్నింటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలంటే దాదాపు రూ.15 వేల కోట్లు అవసరమని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆర్టీసీపై ఇప్పటికే ఆర్థిక భారం పెరిగిందన్నారు. ప్రయాణికులకు ఛార్జీలు పెంచే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశారు. డీజిల్ బస్సులతో పోలిస్తే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ ఖర్చు చాలా తక్కువన్నారు. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా, నిర్వహణ వ్యయం తగ్గి.. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. రాబోయే రెండు నెలల్లో ఈ ఎలక్టికల్ బస్సులు అందుబాటులోకి వస్తాయని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## ఏపీ ఐసెట్-2026 ఫలితాల విడుదల

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన ఏపీ ఐసెట్-2026 ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరీక్షలో మొత్తం 91.41 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ద్వారా ఫలితాలను చెక్ చేసుకోవచ్చని సూచించారు.

## ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ లక్ష్యం: సుదర్శన్‌రెడ్డి



హైదరాబాద్: వచ్చే నెల 15 నుంచి తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ మొదలవుతుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.“బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయి. ఒకటి పూర్తి చేసి మళ్లీ బీఎల్‌వోలకు ఇవ్వాలి. ఇంకో ఫామ్‌ను ఓటరు దగ్గరే అక్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవచ్చు. ఆన్‌లైన్‌లో జశీవతీం.వఙఱ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశం ఉంది. పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు సేకరించి.. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. ఓటరు జాబితా ముసాయిదాను రాజకీయ పార్టీలకు ఇస్తాం. వెబ్‌సైట్‌లోనూ పెడతాం. జులై 31న డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇస్తాం. దీనిపై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు తెలపొచ్చు. అభ్యంతరాలు పరిశీలించాక అక్టోబరు 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తాం. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగింది. దాదాపు 25 ఏళ్లకు మళ్లీ ఈ ప్రక్రియ జరగనుంది. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశం”అని సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

# విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

- ప్రభుత్వ స్కూళ్ళలో మెరుగైన వసతులు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం
- ఉత్తమ ప్రతిభ చూపిన మొత్తం 11 మంది విద్యార్థులకు రూ. లక్ష నగదు ప్రోత్సాహకం, సర్టిఫికెట్లు అందజేత
- తక్కువ సెలవులు తీసుకున్న టీచర్లకు సన్మానం
- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు






మేకార్తి దినపత్రిక,మే -17 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

విద్యాభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకుసాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ విజయోత్సవం ముగింపు సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్లో ఉత్తమ ప్రతిభ చూపిన. వివిధ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రాణించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, సర్టిఫికెట్లు అందజేసి.. అభినందించారు.పదో తరగతి, ఇంటర్ లో మొత్తం 11 మంది విద్యార్థులు మంచి మార్కులు సాధించగా, లక్ష రూపాయలు ప్రోత్సాహం కింద అందజేశారు.బడికి తక్కువ సెలవులు తీసుకుని హాజరు అయిన టీచర్లను సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సమ్మర్ క్యాంపులు ప్రారంభించామని, 100 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఇటీవల సర్పంచులకు కూడా విద్యా ప్రాధాన్యం పై వివరించారు. విద్యార్థుల తల్లితండ్రుల నమ్మకాన్ని పెంపొందించేలా .. కార్పొరేట్ కు దీటుగా బోధన, వసతులు ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సన్మానిస్తున్నామని తెలిపారు. 10వేల టీచర్ పోస్టులు ప్రభుత్వం భర్తీ చేసిందని, బదిలీలు, ప్రమోషన్లు కల్పిస్తుందని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు మంజూరు చేసి.. విద్యాభివృద్ధి, ప్రత్యేక అంశాల్లో విద్యార్థులు, యువతకు శిక్షణ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరుట్లలో డే స్కాలర్ విధానంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని, వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఆయా స్కూళ్ళలో అడ్మిషన్లకు పోటీ పెరిగిందని గుర్తు చేశారు. ఆ స్కూళ్లో పిల్లలకు టిఫిన్, భోజనం, ఈవెనింగ్ స్నాక్స్ ఇస్తూ.. బస్సుల్లో తరలిస్తున్నారని తెలిపారు. మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయని, డ్రాప్ ఔట్లు ఉండవని వివరించారు. బడ్జెట్లో విద్య కోసం 15 శాతం ఇస్తామని సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. వివిధ అంశాలపై సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, ఇక్రిశాట్ వారి సూచనల మేరకు రూపొందించిన స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి తాము ఎక్కడి నుంచి వచ్చినా పూర్తి స్థాయిలో తమ సామర్థ్యం వినియోగించుకున్న వారు మంచి స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. ఏదైనా ఒక రంగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలతో ఫ్లెక్సీలు రూపొందించి .. విద్యా సంస్థల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ఎంతో ప్రతిభ ఉన్న టీచర్లు, మంచి వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. విద్యా శాఖ వారోత్సవాల సందర్భంగా జిల్లాలో సైన్స్ ల్యాబ్ లు, అదనపు తరగతులు, ఇంకుడు గుంతలు ప్రారంభించామని, విద్యార్థులకు రెమెడీయల్ తరగతులు నిర్వహించామని, గ్రంథాలయ దినోత్సవం, సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపయోగపడ్డాయని, పిల్లలు ఎన్నో అంశాల్లో తమ ప్రతిభ చూపారని తెలిపారు. విద్యార్థులు దిన పత్రికలు, పుస్తకాలు చదవాలని సూచించారు. దీంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన వస్తుందని వివరించారు. ఈ అలవాటు భవిష్యత్తు జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టైం టేబుల్ ప్రకారం ప్రతి పాఠ్యాంశం చదవాలని సూచించారు. సిలబస్ పూర్తి చేసి.. పరీక్షలకు ముందు మరోసారి చదవాలని పేర్కొన్నారు. గత ప్రశ్న పత్రాలకు జవాబులు రాయాలి.. చదవాలని సూచించారు. పిల్లలను తల్లితండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు

## విద్య వారోత్సవాల ముగింపు సి ఎస్ ఆర్ దాతకు ఘన సత్కారం...

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 7వ రోజు విద్యా వారోత్సవాల ముగింపు సమావేశంలో లయన్స్ క్లబ్ మెంబర్ బెజగం కొండయ్య ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.ప్రణిత సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల దాహార్థి తీర్చడానికి చల్లటి నీటిని అందించే వాటర్ కూలర్ ని అందించిన బెజగం కొండయ్య కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేర్యాలలో చదువుతున్న విద్యార్థులకు చల్లటి నీటి వసతిని అందించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని భవిష్యత్తులో ఇటువంటి సామాజిక కార్యక్రమాలకు అండగా ఉంటామని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలకు కంప్యూటర్ ల్యాబ్ కొరకు ఐదు



లక్షల విలువచేసే కంప్యూటర్లను అందించిన ముస్త్యాల గ్రామ వాస్తవ్యులు చీ=× ప్రొఫెసర్ పెదతాల ప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. భవిష్యత్తు కోసం ఇలాంటి దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ కళాశాలలకు ప్రోత్సాహకారంగా సహాయం అందిస్తే విద్యార్థులకు ఇంకా ఉజ్వల భవిష్యత్తు ఇచ్చిన వాళ్లమవుతామని తెలియజేశారు.ఈ విద్యా వారోత్సవాల వారం రోజుల కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన వివిధ కార్యక్రమాలను నిర్వహించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా ఈ విద్య వారోత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా చివరి రోజైన ఏడవ రోజు ముగింపు సమావేశాన్ని ఘనంగా జరుపుకున్నాము. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడం , ఈ మార్పులను ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం ఎంతో అభినందనీయం అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ×ూూజ కోఆర్డినేటర్ ఎన్ శ్రీనివాస్ రావు మరియు డాక్టర్ ఎస్ గంగయ్య ఎన్ రజని మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మే 17.



కరీంనగర్ మండలం లోని బొమ్మకల్ గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు పోచమ్మ బోనాలు చేయడం జరిగింది. గౌడ సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పోచమ్మ బోనాల కార్యక్రమశీలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ గీత కుటుంబ సభ్యులను పోచమ్మ తల్లి ఆశీర్వదించాలని ప్రతి గౌడ బిడ్డకు పోచమ్మ తల్లి ఆశీస్సులు ఇచ్చినిండు నూరేళ్లు ఆయుదారోగ్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగించాలని తల్లిని కోరారు

పోచమ్మ తల్లి బోనాల ద్వారా గ్రామ గౌడ సభ్యులంతా ఐక్యత చాటారని ఇదే ఐక్యతతో అందరం ఐక్యంగా ఉండి పేద విద్యార్థులకు సహాయ పడాలని, నిరుపేద గౌడ కులస్తుల అండగా ఉండాలని ఆయన కోరారు. గౌడ కులస్తులకు ప్రభుత్వం నుండిరావలసిన సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రతి ఒక్కరం కృషి చేయాలన్నారు బైండ్ల పూజారులు, డప్పు చప్పుల్లతో అట పాటలతో ఘనంగా పోచమ్మ బోనాలు చేసారు.ఈ కార్యక్రమం లో ఆరవ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్,తిమ్మాపూర్ మండలఅధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గఇంచార్జి గోపాగోని నవీన్ గౌడ్, కరీంనగర్ మండల అధ్యక్షులు బుస శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘ నాయకులు అంజయ్య గౌడ్, కత్తి మధుగౌడ్ గౌడ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

## రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎర్రం గంగానర్సయ్య నియామకం

రుద్రంగి, మే 17, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎర్రం గంగనర్సయ్య ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. సామాజిక బాధ్యతతో ప్రజా సేవకై అనునిత్యం ముందుండే చురుకైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్రం గంగనర్సయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రుద్రంగి లో మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీకి ఎర్రం గంగనర్సయ్య ధన్యవాదాలు తెలిపారు.



# అసెంబ్లీ ఎన్నికల హామీల అమలుకు కమిటీ వేయటం అభినందనీయం.

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు(6) గ్యారెంటీలలో భాగంగా ఉన్న ఉద్యమకారుల కు ఇచ్చిన హామీ లు (1)250 గజాల ఇంటి స్థలం, ( 2) 25 వేల పెన్షన్ (3) బస్ పాస్, (4) గుర్తింపు కార్డు, ఇంటి నిర్మాణానికి పది లక్షల సహాయం. సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20 శాతం రిజర్వేషన్ , హామీలను నెరవేర్చుటకు కె.కేశవరావు అధ్యక్షతన కమిటీ వేయడం అభినందనీయమని ,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్ , ఫోరం ప్రధాన కార్యదర్శి అందేఅశోక్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మండల ఉపాధ్యక్షులు జహరుద్దీన్, మనోజ్ భాస్కర్ ,1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య చంద్రయ్య , ఉపేందర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

# సి బి సి ముగింపు కార్యక్రమం విజయవంతం.

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణంలో పెద్దమ్మ గడ్డ బేతేలు ప్రార్ధన మందిరంలో పాస్టర్ ఎర్రగుంట ప్రభాకర్ దీన ఆధ్వర్యంలో సి బి సి కార్యక్రమం ఘనముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిబిసి ఆర్గనైజర్ కర్రోల నవజీవన్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా కర్రోల నవజీవన్ మాట్లాడుతూ చిన్న మొక్కలను మహా వృక్షాలుగా తీర్చిదిద్దాలని, అదేవిధంగా తల్లిదండ్రులకు లోబడాలని, పెద్దలను గౌరవించాలని, చదువుల యందు శ్రద్ధ ఉండాలని, చిన్నపిల్లలను నడిపించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారని ఆయన కొనియాడారు. చిన్నపిల్లలకు ఎర్రగుంట దిన, ఎర్రగుంట స్టెప్పి, ఎర్రగుంట దినాకర్ ,వట్టి ప్రేమ్ కుమార్ , చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. సమావేశం అనంతరం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు ప్రభుదాస్, అందే విజయ్, మరియు కర్రోల్ల విజయ్, వట్టి శ్రీనివాస్, సి బి సి టీచర్లు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# యువజన, క్రీడా వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక మే -17 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఇందులో భాగంగా 18వ తేదీన సోమవారం జిల్లాస్థాయిలో ఉదయం ఏడు గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ ప్రోగ్రాం జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాసు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.వివిధ పాఠశాలల, కళాశాలల బాల బాలికలు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ కోచ్ లు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, క్రీడా అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్లు తరలివచ్చి విజయవంతం చేయాలని రాందాస్ కోరారు. అలాగే ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరించారు.

# కామ్రేడ్ గంగసాని రఘుపాల్ సేవలు చిరస్మరణీయం.

**- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడు.**
**- విద్యార్థి ఉద్యమంలో ఆయన నాయకత్వంలో పనిచేశాను.**
**- రఘుపాల్ సంవత్సర వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




జనగామ జిల్లారఘునాథ్‌పల్లి మండలం గబ్బేట గ్రామానికి చెందిన హైదరాబాదు నగర మాజీ సీపీఎం కార్యదర్శి, పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ గంగసాని రఘుపాల్ సంవత్సర వర్ధంతి కార్య క్రమం ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అతిథిగా హాజరై రఘుపాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు..గంగసాని రఘుపాల్ జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం పోరాడిన నాయకుడని అన్నారు. ఆయన నిరాడం బర జీవితం, ప్రజల పట్ల అంకితభావం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. తాను ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమంలో ఉన్న సమ యంలో రఘుపాల్ నాయకత్వంలో పనిచేసినట్లు తెలిపారు. రఘు పాల్ కుటుంబం తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చరిత్ర కలిగి ఉందన్నారు. ఆ కుటుంబం ప్రజా పోరాటాలకు అంకితమైనదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, హైదరాబాద్ నగర కార్యదర్శిగా మూడు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించి పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పేద ప్రజల హక్కుల కోసం, సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం రఘుపాల్ చివరి వరకు కృషి చేశారని కొనియాడారు.

# రాజన్న గోశాలకు 65 ట్రాక్టర్ల ఎండు గడ్డి విరాళం

**- ఐదేళ్లుగా నిరంతర సేవ అందిస్తున్న రైతులు భక్తులకు ఆలయ ఈవో రమాదేవి కృతజ్ఞతలు**

వేములవాడ, మే 17, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపురం గోశాలకు రైతులు భారీగా ఎండు గడ్డిని విరాళంగా అందజేశారు. పెద్దపెల్లి జిల్లా కనుకుల, మారుతినగర్, రామునిపల్లి, తొగర్రాయి ప్రాంతాలకు చెందిన జానకిరామ్ ట్రాక్టర్ ఓనర్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ఈసారి 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని గోశాలకు అందించి తమ భక్తిని చాటుకున్నారు. గత ఐదేళ్లుగా ఈ రైతులు గోశాలకు నిరంతరంగా సేవలు అందిస్తున్నారు. మొదట 10 ట్రాక్టర్లతో ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమం, గత సంవత్సరం 45 ట్రాక్టర్లకు చేరుకోగా, ఈ ఏడాది 65 ట్రాక్టర్ల ఎండు గడ్డిని విరాళంగా అందజేయడం విశేషం.రైతులు ఈ విరాళాన్ని దేవస్థానం డీఈఓ భాస్కర శర్మ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, గోశాల పర్యవేక్షకులు విజయ్, గోశాల జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, ఆలయ ఉద్యోగులు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు రైతులకు స్వామివారి దర్శనం కల్పించి, అనంతరం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి మాట్లాడుతూ, గోశాలకు ఎండు గడ్డి, పచ్చగడ్డి, కూరగాయలు, పండ్లు, ఫలాలు తీసుకొచ్చి గోవులకు ఆహారం అందిస్తున్న భక్తులందరికీ



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గో సేవ ఎంతో పుణ్యప్రదమైందని, గోవులకు ఆహారం పెట్టడం ద్వారా అపారమైన పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. గోశాలకు సేవ చేయాలనుకునే భక్తులు నేరుగా గోశాలకు వచ్చి తమ వంతు సహాయం అందించవచ్చని ఆమె తెలిపారు.

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఎల్లారెడ్డిపేటలో కొనుగోలు కేంద్రం, బొప్పాపూర్ ఏఎంసీ గోదాములో అన్ లోడింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

మేకార్తి దినపత్రిక మే 17 ఎల్లారెడ్డిపేట



కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు ఆదివారం పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, మిల్లులకు తరలించాలని సూచించారు. మిల్లర్లు హమాలీల సంఖ్య ను పెంచి వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాల సంఖ్య పెంచాలని, ధాన్యానికి అనుగుణంగా సమకూర్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.అన్ లోడింగ్ లో వేగం పెంచాలి ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని ఏఎంసీ గోదాములో ధాన్యం అన్ లోడింగ్ చేస్తుండగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఏ ఏ మండలాల నుంచి ధాన్యం వస్తుందో ఆరా తీశారు. హమాలీల సంఖ్యను పెంచి.. వెంట వెంటనే ధాన్యం అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు.తనిఖీలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసీల్దార్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన బాలుడిని పరామర్శించిన డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

**-గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాహుల్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన పల్లా .**
**-మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే పల్లా .**

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ నియోజకవర్గం ధూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సిరిగిరి కనకయ్య కుమారుడు సిరిగిరి రాహుల్ (16) రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడగా, సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జన గామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి రాహుల్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. జనగామ పట్టణం 5వ వార్డు కు చెందిన జహంగీర్ చికిత్స పొందుతున్న విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయనను కూడా పరామర్శించారు. జహంగీర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లా డి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# “రాంసాగర్‌లో దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం గ్రామానికి గర్వకారణం”

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాంసాగర్ గ్రామంలో దళిత రత్న అవార్డు గ్రహీతలైన తాడూరి ఆనంద్ , తాడూరి పరుశరాములు ని ఘనంగా సన్మానించడం జరిగింది.గ్రామ సర్పంచ్ అక్కెనపల్లి రాజ్యలక్ష్మి మల్లారెడ్డి వారిని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామానికి గర్వకారణంగా నిలిచిన ఈ ఇద్దరు నాయకులు సమాజ సేవలో చూపుతున్న కృషి అందరికీ ఆదర్శమని, యువత వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అవార్డ్స్ కమిటీ చైర్మన్ సుదర్శన్ బాబు పాల్గొన్నారు. సుదర్శన్ బాబు మాట్లాడుతూ తాడూరి ఆనంద్ , తాడూరి పరుశరాములు సమాజానికి చేస్తున్న సేవ నిజంగా ప్రశంసనీయం.ఇలాంటి వ్యక్తులను సన్మానించడం ద్వారా మరెందరో సేవాభావంతో ముందుకు రావడానికి ప్రేరణ లభిస్తుంది. భవిష్యత్తులో వీరు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు, నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముస్తాల స్కూల్ టాపర్లకు సన్మానం.

మేకార్తి దినపత్రిక మే 17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




ముస్త్యాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతిలో 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఇందులో క్లాస్ ఫస్ట్ గా వారణాసి సాయి తేజ 533 మార్కులు సాధించడం ,జి. నందిని 516 మార్కులు సాధించి రెండవ స్థానంలో ను, నందకిషోర్ 504 మార్కులు సాధించి తృతీయ స్థానం పొందడం జరిగినది.ఈ సందర్భంగా వీరికి ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం అధ్యక్షులు కొంగరి వెంకట మావో ఈ సందర్భంగా ఈ ముగ్గురు విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించడం జరిగింది. అనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తీర్ణత చెంది అధిక మార్కులు సాధించడం ఇది మొదటి మెట్టుగా భావించి రాబోయే రోజుల్లో మరింత పట్టుదలతో కష్టపడి పై చదువులు చదివి ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని విద్యార్థులను ఆశీర్వదిస్తు రాబోయే రోజుల్లో గొప్ప స్థానానికి చేరుకొని ఉన్న ఊరును, చదువుకున్న బడిని, విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , సన్మాన గ్రహీతల తల్లిదండ్రులు ,కామ్రేడ్ కొంగర నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ట్రస్టు సభ్యులు ఎండీ ఎజాస్, రేపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం అందజేసిన కౌన్సిలర్ పోతిగంటి ప్రసాద్.




మేకార్తి దినపత్రిక మే17 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణానికి చెందిన మాచర్ల బిక్షపతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని స్థానిక ఏడవ వార్డు కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ కౌన్సిలర్ వెలుగల దుర్గయ్య మాజీ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ కాజా మామిడాల నాగరాజు పచ్చిమట్ల వెంకటయ్య పాక చందు కొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి సేవకు మించిన దేశ సేవ లేదు....




వేములవాడ, మే 17, మేకార్తి దినపత్రిక ప్రతినిధి

వేములవాడ మండలంలో 2025- 26 లో రాష్ట్ర స్థాయిలో 90% పైగా హాజరు నమోదు సాధిశీచిన వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మరియు రుద్రవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవీలత ల కు కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల చే జిల్లా కలెక్టరేట్ లో ప్రశంస పత్రం బహుకరణ.

# మా అనాధ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ




మేకార్తి దినపత్రిక మే 17 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమం లో ఆదివారం నరాని. మెట్టు గారి రాములు సతీమణి సత్యవ్రత. ఇటీవలమరణించినందువల్ల వారి జ్ఞాపకార్థం మా వృద్ధాశ్రయంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. మెట్టు గారి రాములు. వారి కూతుర్లు పద్మజ శైలజ వనజ. అల్లుడు అంజయ్య. మరియు మా అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకులు మాజీ జడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ పాల్గొన్నారు

# మే 20 న మెడికల్ షాపుల దేశవ్యాప్త బంద్, పోస్టర్ ఆవిష్కరణ

రుద్రంగి, మే 17, మేకార్తి దినపత్రిక ప్రతినిధి :



మే నెల 20 బుధవారం రోజున ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు రుద్రంగి మండల కేంద్రంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ బంద్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వారి డిమాండ్లు:

1.ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలి.
2. కార్పొరేట్ మెడికల్ షాపుల్లో అధిక డిస్కౌంట్లను రద్దు చేయాలి.
3. సుపీరియర్ మెడిసిన్ విక్రయాలను నివారించాలని.

ఈ మూడు ప్రధాన డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ బంద్ కు ప్రజలు సహకరించాలని మండల అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేశారు. అలాగే బంద్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. రుద్రంగి మండల ఎస్సై కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈర్లం నవీన్, చిప్ప సుదర్శన్, మాడిశెట్టి ప్రభాకర్, లింబాద్రి, జలంధర్, అరుణ్, పల్లికొండ గంగాధర్ (చింటు), రాజు, అక్షయ్, రాజు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ఉద్యమ వందనాలు

తెలంగాణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఫ్రీడం ఫైటర్ శ్రీనివాస్ ఏమైంది



మేకార్తి దినపత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తూ జి.ఓ నెంబర్ 679 విడుదల చేయడం హర్షణీయం. గత 10 సంవత్సరాలుగా ఉద్యమకారుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ, ఉద్యమకారుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్పించి, ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఉద్యమకారుడికి ఉద్యమ వందనాలు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జూన్ 2 న తెలంగాణ ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు పత్రాలు అందించే అవకాశం కలగడం ప్రతి ఉద్యమకారుడి గర్వకారణం. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి అడుగు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఉద్యమకారుల త్యాగాలకు ఇదే నిజమైన గౌరవం అని తెలంగాణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

# పాతపాల్వంచలోని శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ఘనంగా 13వ వార్షికోత్సవ పూజలు - పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు

మేకార్తి దినపత్రిక




13వ వార్షికోత్సవ సందర్భముగా పాతపాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చిలుకూరి దినకరశాస్త్రి , దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమాలలో దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, వెంకట కృష్ణ, గూడపాటి నాగేశ్వరరావు, ఉపశ్రీ, కృష్ణవేణి, జయలక్ష్మి, మాచవరపు లక్ష్మి, రాఘవమ్మ, కృష్ణకుమారి, మధురవాణి, సామ్రాజ్యం , విజయరాణి, స్వరూపరాణి, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ చంద్రయ్య మృతి పట్ల అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్, మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర సంతాపం




మేకార్తి దినపత్రిక

నర్సంపేట పట్టణంలోని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి గా తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన జస్టిస్ చంద్రయ్య మృతి పట్ల అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ అలాగే అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర సంయుక్తంగా జస్టిస్ చంద్రయ్య కి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ... సంతాపాన్ని తెలియజేశారు. పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ... హైకోర్టు జడ్జిగా మరియు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గా ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ కు చెందిన జస్టిస్ చంద్రయ్య సామాజిక అసమానతలు మానవ హక్కుల ఉల్లంఘనల వంటి అంశాలపై అనేక చరిత్రాత్మక తీర్పులు వెలువరించినట్లు వారి మరణం న్యాయవ్యవస్థకు తీరని లోటు జస్టిస్ చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. పాలకుర్తి విజయ్ కుమార్ సంతాపం తెలియజేశారు..




# అతిథిగా జాక్వెలిన్ మెరుపులు?

వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణం చేసే కథా నాయిక యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నయీ నవేలి'. బాలాజీ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమాలో అందాల తార జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నట్లు సమాచారం. "జాక్వెలిన్ ఇందులో అతిథిగా కనిపించినా.. ఆమె పాత్ర కథాంశానికి కీలకంగా ఉండనుంది. ప్రస్తుతం ఈ విషయాన్ని చిత్రబృందం గోప్యంగా ఉంచుతున్నప్పటికీ.. ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను పూర్తి చేసిందామె. ఇంతక ముందు జాక్వెలిన్, యామి.. 'భూత్ పోలీస్' చిత్రంలో కలిసి నటించారు" అని బాలీవుడ్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జానపద కథల నుంచి ప్రేరణ పొందిన హారర్ కామెడీగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఆనంద్ ఎల్.రాయ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరి ప్రత్యేక పాటలతో అలరించే జాక్వెలిన్.. ఈసారి అతిథిగా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

### ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా




ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.



## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

# కొన్ని చిత్రాలు నాకో పీడకల

నేటి కాలంలో నిజాన్ని మరీ ఎక్కువగా మాట్లాడితే సినిమా కూడా ఆగిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక సోనాక్షి సిన్హా. వైవిధ్యమైన కథలతో ఇటు వెండితెరపై.. మరోవైపు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్న నాయికీమె. త్వరలో ఈ భామ.. నటి జ్యోతికతో కలిసి 'సిస్టమ్' అనే లీగల్ డ్రామాతో అమెజాన్ ప్రైమ్ వేదికగా అలరించడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి.. రాబోయే ఈ సినిమా, తన కెరీర్ ప్రారంభ రోజులు, పరిశ్రమ గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఈ సినిమాలో నేను నేహా రాజ్‌వంశ్ అనే ప్రాసిక్యూటర్‌గా కనిపించనున్నా. తన విలువలు, సూత్రాల కోసం గట్టిగా నిలబడే మహిళ ఆమె. సరైనది సాధించడానికి పోరాడుతుంది. నేను ఇంతక ముందెప్పుడూ లాయర్ పాత్ర పోషించలేదు కాబట్టి.. ఇందులో న్యాయవాదిగా నటించడం ఆసక్తికరంగా అనిపించింది. ఒక నటిగా కోర్టు సన్నివేశాల్లో నేను లీనమైపోయాను. ఇందులో నటి జ్యోతికతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవం. అలాంటి అద్భుతమైన నటితో కలిసి పనిచేయడం వల్ల నాలోని నైపుణ్యాల్ని మరింత మెరుగు పరుచుకోనే అవకాశం వచ్చింది".



### క్లిష్ట సమయాల్లో ఉన్నాం

"ప్రస్తుత కాలంలో ఒక కథను నిజాయతీగా చెప్పడం చాలా కష్టమైపోతుంది. క్రియేటర్స్‌గా మనం క్లిష్టమైన సమయాల్లో ఉన్నాం. గతంలో ఉన్నంత స్వేచ్ఛ ఇప్పుడు మాకు లేదు. నిజాన్ని మాట్లాడటం ఇప్పుడు కష్టంగా మారింది. సమాజంలోని యథార్థమైన నిజాలను తెరపైకి తీసుకురావాలంటే భయపడాల్సిన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల వల్ల కథలను ఎంచుకునేటప్పుడు దర్శకనిర్మాతలు కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉండే ఇతివృత్తాల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు రాబోయే 'సిస్టమ్' వ్యవస్థలోని లోసుగులను ప్రశ్నించేదే అయినా... ఇలాంటి కథలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక సవాల్‌తో కూడుకున్న పని".

### తప్పు చేసినా ముందుకు సాగడమే

"కొన్ని ప్రాజెక్టులు నాకు పీడకలల్ని, పశ్చాత్తాపాన్ని మిగిల్చాయి. ఆ చిత్రం కథ, పాత్ర బాగుందని భావించి మీరు దానిలో భాగమవుతారు. కానీ ఆ తర్వాత అది వేరే విధంగా రూపుదిద్దుకుంటుంది. షూటింగ్ జరుగుతున్న సమయంలో పరిస్థితులు మారిపోతాయి. దాంతో మీరు తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. 'అసలు నేను దీన్ని ఎందుకు ఒప్పుకున్నాన'ని మదన పడతారు. మీకు అక్కడ ఉండాలనిపించదు. నా విషయంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలానే జరిగాయి. అయినా నేను ఏ సినిమానూ వదులుకోను. నేను చేయాల్సిన పని ఏదైనా దాన్ని బాగా చేసి ముందుకు సాగాలి. జీవితంలో ప్రతి ఒక్కరూ తప్పులు చేస్తారు. మనం కూడా అంతే.. ముందుకు సాగిపోవడమే".

### దీనికి సోషల్ మీడియా ఓ కారణం

"నేను చిత్రపరిశ్రమకు వచ్చి 15ఏళ్లకు పైగానే అవుతుంది. అప్పటి నుంచి నా ప్రయాణాన్ని వెనక్కి తిరిగి చూసుకుంటే.. నేను సినీరంగంలోకి అడుగుపెట్టినప్పటితో పోలిస్తే.. ఇప్పుడు పరిశ్రమ చాలా మారిపోయింది. అందుకు సోషల్ మీడియా పెరుగుదల కూడా ఒక కారణమే. అప్పట్లో సోషల్ మీడియా ఉన్నప్పటికీ.. దాని ప్రభావం అంతగా ఉండకపోయేది. అందుకే నేను కాస్త అనుకూలమైన సమయంలోనే చిత్రపరిశ్రమకు వచ్చానని అనిపిస్తోంది. అనుభవం నన్ను మెరుగైన నిర్ణయాలు తీసుకునేలా తీర్చిదిద్దడమే కాకుండా ఒక వ్యక్తిగా నాలో మార్పును కూడా తీసుకువచ్చింది. నేను పని మొదలు పెట్టినప్పుడు అక్షరాలా ఒక పసిపాపను. అప్పటితో పోలిస్తే.. ఇప్పుడు నేను పూర్తిగా భిన్నమైన వ్యక్తిని".

## అగ్రతారల మూవీకి త్రిష దూరం

### కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు

వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ





తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com